ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలో గ్రామీణ మహిళల క్రియాశీలక భాగస్వామ్యం అత్యంత కీలకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. లడఖ్ ప్రాంతంలో దాదాపు 3 వేల 350 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ప్రారంభించారు.

**3.** ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపే విషయంలో భారత్ తన విధానంలో స్పష్టమైన మార్పు లు తెచ్చిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.

**4.** దేశవ్యాప్తంగా రుతుపవనాలు , వాతావరణ మార్పుల కారణంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, ఉత్తరాది రాష్ట్రాలలో తొలి హిమపాతం ప్రారంభమైంది.

---

## DAY PRESIDENT SARAS MELA

2047 నాటికి 'వికసిత్ భారత్ ' సాధించాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలో గ్రామీణ మహిళల క్రియాశీలక భాగస్వామ్యం అత్యంత కీలకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. విజయవాడలోని పున్నమి ఘాట్‌లో 'నేషనల్ సరస్ లైవ్‌హుడ్స్ మేళా 2026'ను రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ , ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు కేంద్ర , రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ ... స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని, వారి కుటుంబాలతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, జాతీయ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నారని ప్రశంసించారు. వ్యవసాయం , పాడి పరిశ్రమ, చిన్న

పరిశ్రమల రంగాలలో మహిళలకు SHGలు అద్భుతమైన ఉపాధి అవకాశాలను సృష్టించాయని కొనియాడారు. గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలు తాము తయారు చేసిన ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు ప్రదర్శించుకోవడానికి , పట్టణ మార్కెట్లతో అనుసంధానం కావడానికి ఈ సరస్ మేళా ఒక వేదికగా నిలుస్తుందని ముర్ము తెలిపారు.

బైట్: రాష్ట్రపతి

NSD

## NEW PM-LADAKH PROJECTS

లడఖ్ ప్రాంతంలో రవాణా అనుసంధానం, ఇంధన మౌలిక వసతులు , సాంస్కృతిక వారసత్వ సంరక్షణ, జల భద్రతను పెంపొందించే లక్ష్యంతో సుమారు 3 వేల 350 కోట్ల రూపాయల విలువైన ఐదు ప్రధాన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ప్రాజెక్టులను ఆయన జాతికి అంకితం చేశారు. ఈ నూతన ప్రాజెక్టులలో... లేహ్‌లోని కుశోక్ బకులు రింపోచీ విమానాశ్రయంలో నూతన ప్యాసింజర్ టెర్మినల్ భవనం, 298 కిలోమీటర్ల పొడవైన నిమ్ము-పదుమ్-దర్చా రోడ్డు తో పాటు పలు అభివృద్ధి ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ...

బైట్: మోదీ

NSD

## GOYAL- SRCC CONCLAVE

దేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడంలో యువత కీలక పాత్ర పోషించాలని కేంద్ర వాణిజ్య , పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ కోరారు. న్యూఢిల్లీలోని శ్రీ రామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించి సందర్భంగా మాట్లాడుతూ ఆయన... ఉత్పాదక రంగంలో పెట్టుబడులు, సాంకేతికతను అందిపుచ్చుకోవడం, నైపుణ్యాభివృద్ధి దేశ యువతకు మెరుగైన

ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని , ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ స్థానాన్ని మరింత ధృడతరం చేస్తాయని పేర్కొన్నారు. రాబోయే 20-25 సంవత్సరాల పాటు భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మొదటి విడత తుదిరూపు సంతరించుకుందని , ప్రస్తుతం లీగల్ డ్రాఫ్టింగ్ దశలో ఉందని తెలిపారు. ఇతర దేశాల కంటే భారత్ పోటీతత్త్వ ప్రయోజనం పొందిన వెంటనే ఈ ఒప్పందాన్ని త్వరలోనే ఖరారు చేసి అమలు చేస్తామని చెప్పారు. రాజకీయ స్థిరత్వం , పటిష్టమైన సరఫరా గొలుసులు పారదర్శక వ్యాపార విధానాలే ఒక దేశాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తున్నాయని తెలిపారు.

NSD

**REV RAJNATH - DEFENCE CONCLAVE**

ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపే విషయంలో భారత్ తన విధానంలో స్పష్టమైన మార్పులు తెచ్చిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన 'టైమ్స్ నౌ డిఫెన్స్ కాంక్లేవ్ 2026' సదస్సులో మాట్లాడుతూ ఆయన... కేవలం దౌత్యపరమైన చర్యలతో సరిపెట్టకుండా... ఉగ్రవాద మూలాలను ఏరివేసే దిశగా 'ఆపరేషన్ సింధూర్ ', బాలాకోట్ వైమానిక దాడులు, సర్జికల్ స్ట్రైక్స్ రూపంలో భారత్ ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. భవిష్యత్తులో పాకిస్థాన్ భూభాగం నుంచి ఎలాంటి ఉగ్రదాడి జరిగినా , గతంలో కంటే అత్యంత తీవ్రమైన రీతిలో సమాధానమిస్తామని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. దేశ రక్షణ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధిస్తోందని , 2013-14లో కేవలం 686 కోట్ల రూపాయలుగా ఉన్న రక్షణ రంగ ఎగుమతులు , 2025-26 నాటికి 38 వేల కోట్ల రూపాలయలకు పైగా పెరిగాయని వెల్లడించారు. దేశాన్ని రక్షించడంలో మన సాయుధ బలగాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

NSD

## REV. VP- KAUMARACON

ఆయుర్వేద వైద్య విధానాన్ని - శాస్త్రీయ పరిశోధనలు, ఆధారిత ధృవీకరణ , ఆధునిక ఆరోగ్య రక్షణతో మరింత పటిష్టం చేయాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. న్యూఢిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద -AIIA ఆధ్వర్యంలో జరిగిన 'కౌమారభృత్య' అంతర్జాతీయ సదస్సు మూడో సంచికను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆయన.. భవిష్యత్తులో వైద్యరంగం విజయవంతం కావాలంటే పరస్పర సహకారం, రోగుల భద్రతే అత్యంత కీలకమని అన్నారు. జాతీయ ఆరోగ్య ప్రాధాన్యతలలో పిల్లల ఆరోగ్యానికి ఎప్పుడూ మొదటి స్థానం ఉండాలని పేర్కొన్నారు. ఆయుర్వేదంలో బాలికల , పిల్లల ఆరోగ్య రక్షణను తెలిపే 'కౌమారభృత్య' శాఖ ద్వారా... కేవలం కొత్త ఆలోచనలే కాకుండా, సాంప్రదాయ వైద్య విధానాలను శాస్త్రీయంగా పునరుద్ధరించేలా పరిశోధనలు జరగాలని కోరారు.

బైట్ - ఉపరాష్ట్రపతి

NSD

## REV. DAY IMD WEATHER

దేశవ్యాప్తంగా రుతుపవనాలు, వాతావరణ మార్పుల కారణంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, ఉత్తరాది రాష్ట్రాలలో తొలి హిమపాతం ప్రారంభమైంది. హర్యానా , చండీగఢ్, పంజాబ్ , ఢిల్లీలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ( IMD) హెచ్చరించింది. కేరళ, మాహె, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో ఈ నెల 21వ తేదీ వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని ఐఎండీ వెల్లడించింది. అలాగే కర్ణాటక , ఆంధ్రప్రదేశ్‌లలో సోమవారం వరకు ఇదే వాతావరణ పరిస్థితి ఉంటుందని తెలిపింది. మరోవైపు , జమ్మూ-కశ్మీర్ , హిమాచల్ ప్రదేశ్‌లలో నేడు అకస్మాత్తుగా కురిసిన మంచు వల్ల ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయాయి. జమ్మూ-కశ్మీర్‌లోని దోడా జిల్లా ఎత్తైన

ప్రాంతాల్లో ఈ సీజన్‌లోని తొలి హిమపాతం నమోదైంది. తూర్పు రాజస్థాన్ , హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పంజాబ్, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలో ఈరోజు ఈదురుగాలుల తో కూడిన వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉంద ని తెలిపింది . అలాగే ఛత్తీస్‌గఢ్ , కర్ణాటక, జమ్మూ-కశ్మీర్, లడఖ్, ఒడిశా, రాజస్థాన్, తెలంగాణ, పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో రాబోయే రెండు మూడు రోజుల్లో ఉరుములు , మెరుపులతో కూడిన బలమైన ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

NSD

**BJP- RAHUL GANDHI**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీరు ను బీజేపీ తీవ్రం గా విమర్శించింది. ఢిల్లీలో మీడియా సమావేశంలో బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ... రాహుల్ గాంధీ ఒక మహిళా పోలీసు అధికారితో దురుసుగా ప్రవర్తించారని , ఇది మహిళల గౌరవానికే మచ్చ అని ఆరోపించారు. సుప్రీంకోర్టు ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆందోళన నిర్వహించడం , న్యాయవ్యవస్థను భయపెట్టే ప్రయత్నమేన ని, కోర్టు ఆవరణలో ఇటువంటి చేష్టలకు పాల్పడటంపై సుప్రీంకోర్టు ఇప్పటికే నోటీసులు జారీ చేసి, వివరణ కోరిందని గుర్తుచేశారు.

NSD

---

**SANJIO EP-I 15.10.2026**

**BJP- RAHUL GANDHI**

The BJP today accused Congress leader Rahul Gandhi of allegedly misbehaving with a lady police officer during a protest in New Delhi. Addressing a press conference in New Delhi, BJP Spokesperson Gaurav Bhatia accused the Senior Congress Leader of allegedly disrespecting the dignity of women. Mr Bhatia also claimed that organizing a protest in the premises of the Supreme Court by the Congress party was an attempt to intimidate the judiciary. The BJP Spokesperson said that the Supreme Court has issued a notice asking how the Congress leaders can indulge in

such antics within the premises of the Supreme Court, and has sought a response to this. He added that the right to protest is a fundamental right in the Constitution, but going beyond the ambit of the Constitution and the right to sloganeering at any place is not granted by the Constitution.

**<><><> SAMARTGH/DIPENDRA/1612**

**BISHAL EP-I 15.10.2026 REV. VP-KAUMARACON**

Vice President C. P. Radhakrishnan today said that Ayurveda must be strengthened through scientific research, evidence-based validation and responsible integration with modern healthcare. He said this while addressing the 3rd edition of the International Conference on Kaumarabhritya - KAUMARACON 2026 organised by the All India Institute of Ayurveda (AIIA) in New Delhi. The Vice President noted that the future of healthcare lies in collaboration and patient safety. He also stressed that child health should remain at the center of national health priorities. Referring to Kaumarabhritya, the Ayurvedic branch devoted to child care, Mr Radhakrishnan said that research should not only innovate new ideas but also scientifically re-establish traditional remedies and practices.Highlighting the growing global acceptance of Yoga and India's traditional health systems, Vice President said that India's ancient wisdom can contribute meaningfully to global well-being. He further underlined that the All India Institute of Ayurveda has emerged as an important center for advancing education, research and healthcare services in the country.

**[BYTE- VICE PRESIDENT]**

On this occasion the Vice President also inaugurated four initiatives of the Institute which includes AYUSH Start-up portal, AIIA- iCAINE website, AyuDIVA and Vamana App and Panchakarma Assessment App. Furthermore, AIIA, New Delhi and Maharshi international University, USA **exchanged a Memorandum of Understanding**. **<><>ARZOO/DIPENDRA/1448HRS**

**BISHAL EP-I 15.10.2026**

**BISHAL :: KAMINI DP-I 15.10.2026**

**NEW PM-LADAKH PROJECTS**

Prime Minister Mr Narendra Modi today dedicated to the nation five major development projects worth around Rupees Three Thousands Three Hundred Fifty Crore (₹3,350 crore) in Ladakh through video conferencing. The five projects will strengthen connectivity, improve energy infrastructure, conserve cultural heritage and enhance water security in the region. The newly inaugurated projects include the New Passenger Terminal Building at Kushok Bakula Rimpochee Airport in Leh, the 298-kilometre-long Nimmu-Padum-Darcha Road, the nine-megawatt Hanu Small Hydroelectric Project, the 66-kV Double-Circuit Dah-Hanu-Khaltsi Transmission Line, India's first Petroglyph Conservation Park at Sindhu Ghat in Leh, and 40 water bodies developed across 40 villages under Project Him Sarovar.

**Phuntsok Wangmo**

**/Leh/MAIL/1349 HRS**

**BISHAL DP-I 15-10-2026**

**REV RAJNATH - DEFENCE CONCLAVE**

Defence Minister Rajnath Singh has said that India is exporting indigenous defence products to nearly 100 countries worldwide. He said that India's defence exports have surged from just 686 crore rupees in 2013-14 to more than 38 thousand crore rupees in 2025-26. Speaking at the Times Now Defence Conclave 2026 in New Delhi today, Mr Singh said, India has achieved more than 90 percent self-reliance in Ammunition Variants. He highlighted that today, out of 175 Ammunition Variants in the Indian Army's inventory, 159 are indigenous. The Minister said, over the past twelve and a half years, defence sector has not only expanded its capabilities but has also undergone a significant strategic shift in its approach to strengthening national security. He said that the government is building a defence ecosystem that not only strengthens national security and drives economic growth but also reinforces India's role in the global security architecture. The Minister said, India's armed forces are fully prepared to face any challenge. Mr Singh said that today security forces have neutralized most of the terrorists within a year of their taking up arms against India.

<><>DIPENDRA/1337HRS

**BISHAL:: KAMINI DP-I 15.10.2026**

**DAY PRESIDENT SARAS MELA**

President Droupadi Murmu has called for greater economic empowerment of rural women, asserting that their active participation in nation-building will be crucial to achieving the vision of Viksit Bharat before 2047. The President inaugurated the National SARAS Mela 2026 in Vijayawada today in the presence of Andhra Pradesh Governor S. Abdul Nazeer, Chief Minister N. Chandrababu Naidu and several Union and State Ministers. Speaking on the occasion, Ms. Murmu said that women associated with self-help groups were becoming self-reliant and contributing significantly to their families, the rural economy and national development. She said self-help groups had created livelihood opportunities for women in agriculture, animal husbandry and small businesses. Describing the SARAS Mela as an important platform for rural development, the President said it enabled women entrepreneurs to showcase their products, connect directly with consumers and access urban markets. She also highlighted efforts to promote Andhra Pradesh's traditional crafts, including Kalamkari and toy-making, through the fair. Union Rural Development Minister Shivraj Singh Chouhan said the target of creating three crore Lakhpati Didis had been achieved ahead of schedule. The Centre has now set a target of six crore Lakhpati Didis, with three-and-a-half crore women already achieving the milestone, he said.

Mr. Chouhan highlighted the role of training, financial assistance and government support in promoting women's economic independence. He said the SARAS Mela, being organised in Vijayawada for the first time outside Delhi, provides an important platform for self-help groups to market their products. He added that the government aims to provide better marketing opportunities in every district, with Andhra Pradesh serving as a model. Union Ministers K. Ram Mohan Naidu, Dr. Pemmasani Chandra Sekhar and Kamlesh Paswan, along with other dignitaries, officials and Lakhpati Didis, attended the event.

**<><><>**

**Allu Murali/VIJAYWADA/MAIL/1331 HRS**

**BISHAL DP-I 15.10.2026**

**REV. DAY IMD WEATHER**

**The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall is expected over Haryana, Chandigarh, Punjab and Delhi today. The Met department also said that heavy rainfall over Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal till 21st of this month. Similar weather conditions will prevail over Karnataka and Andhra Pradesh till Monday. Meanwhile, Jammu and Kashmir and Himachal Pradesh received fresh snowfall today, bringing down temperatures across the region. The higher reaches of Doda district in Jammu and Kashmir experienced the season's first snowfall.**

According to IMD, East Rajasthan, Haryana, Chandigarh, Delhi, Punjab, Uttarakhand and West Uttar Pradesh will experience thunderstorms accompanied with hailstorms today. The weather agency also predicted thunderstorms accompanied with lightning and gusty winds over Chhattisgarh, Interior Karnataka, Jammu and Kashmir, Ladakh, Odisha, Rajasthan, Telangana and West Madhya Pradesh for the next two to three days.

Meanwhile, Delhi and the National Capital Region witnessed light to heavy rainfall this afternoon.

**<><><> NITIKA/VISHNU/1329 HRS**

**SANJIO EP-I 15.10.26**

**GOYAL- SRCC CONCLAVE**

Commerce and Industry Minister Piyush Goyal today called upon the youth of the country to embrace emerging technologies, continuously upgrade their skills and contribute to India's journey towards becoming a developed nation by 2047. He made these remarks while addressing the inauguration of the SRCC Centenary Conclave on Pathways to Viksit Bharat in New Delhi. The Minister emphasised that investments in manufacturing, technology adoption and skill development will create opportunities for the country's youth and strengthen its position in the global economy. **Speaking on Free Trade Agreements, the Minister stated that the US bilateral trade agreement's first tranche has been finalized and is going through final contours and the legal drafting. He**

**expressed hope that India will finalize and operationalize the agreement soon, once the country secures competitive advantage over its peer countries.** Mr Goyal highlighted that countries are increasingly being assessed as manufacturing and investment destinations on the basis of political stability, resilient supply chains and fair and transparent trading practices. He expressed confidence that India will remain among the fastest-growing large economies over the next 20 to 25 years, supported by its youthful population, demographic dividend, large domestic market and entrepreneurial drive. He noted that Indian professionals are contributing to global businesses, technological development and scientific research, reflecting the growing role of India in shaping the global economic and technology landscape. He also called upon young people to prepare for the changing employment landscape by developing skills in AI, cybersecurity and the practical application of emerging technologies. Mr Goyal also emphasised the importance of continuous learning and personal development, while asking them to view skill enhancement as a lifelong responsibility. The Minister said that India's youth can play a significant role in translating technological advances into practical solutions across sectors.

**<<<>>> ARZOO/ DIPENDRA/ 1636**